క్లుప్తంగా

లబ్ధిదారుల ఖాతాల్లో పింఛను సొమ్ము

ఎస్.రాయవరం : కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం మే, జూన్ నెల పింఛన్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయనున్నట్టు రాష్ట్ర పంచాయితీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ నుంచి ఆదేశాలు వచ్చాయని ఎంపీడీవో సత్యనారాయణ తెలిపారు. లబ్ధిదారులు ఆధార్ నంబర్‌తో లింక్ అయిన ఖాతాల్లో ఈ నగదు పడుతోందని చెప్పారు. ఇందులో దివ్యాంగులకు, నడవలేని వృద్ధులకు సచివాలయ సిబ్బంది ఇంటికి వెళ్లి పింఛను నగదు అందజేస్తారన్నారు. ఈ మేరకు పింఛనుదారులు సచివాలయ కేంద్రాలకు రావద్దని చెప్పామన్నారు. బ్యాంకు ఖాతాల్లో నమోదైన పింఛను తీసుకునే వారు, అకౌంట్ యాక్టివిటీ లేకపోతే , ఆధార్‌కార్డు జెరాక్స్, పాస్‌పోస్ట్ సైజు ఫొటో పట్టుకుని వెళ్లాలని సూచించారు.

తామరంలో వైఎస్సార్‌సీపీ ప్రచారం



తామరంలో ప్రచారం చేస్తున్న వైస్ ఎంపీపీ, తదితరులు

మాకవరపాలెం : వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెట్ల ఉమాశంకర్‌గణేష్, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు గెలిపించాలని వైస్ ఎంపీపీ రుత్తల లక్ష్మి కోరారు. ఈ మేరకు మంగళవారం రాత్రి తామరం గ్రామంలో కార్యకర్తలు, నాయులతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా గణేష్‌ను గెలిపించాలని ఫ్యాన్ గుర్తుతో కూడిన పత్రాలను పంపిణీ చేస్తూ ఓటర్లను అభ్యర్థించారు.

గడప గడపలోను ఆదరణే



నక్కపల్లిలో వైస్ ఎంపీపీ తదితరుల ప్రచారం

నక్కపల్లి : జగనన్న ప్రభుత్వం వల్ల లబ్ధి పొందిన ప్రతి గడపలోను మంచి ఆదరణ లభిస్తోందని వైస్ ఎంపీపీ వీసం నానాజీ అన్నారు. మంగళవారం నక్కపల్లిలో వీవర్స్‌కాలనీ, బందారుపేట, చేనేత కాలనీ, కొత్తపేట, రెల్లికాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా కంబాల జోగులను, ఎంపీగా బూడి ముత్యాలనాయుడిని గెలిపించాలని, ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని కోరారు.

జగన్...పేదల పక్షం



వెంకటనగరంలో కంబాల జోగులుకు హారతులు ఇస్తున్న మహిళలు



గోపాలపట్నంలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న కంబాల జోగులు

పాయకరావుపేట : రాష్ట్రంలో పేదల పక్షాన నిలిచేది ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అని, మే 13న జరిగే ఎన్నికలు పేదలకు, పెత్తందారులకు నడుమ పోరాటం అని ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు అన్నారు. మండలంలో గల వెంకటనగరం, రాజానగరం, గోపాలపట్నం, మాసాహేబుపేట గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మత్స్యకారులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మత్స్యకారుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని, మత్స్యకారులకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రి పదవులు ఇచ్చారని తెలిపారు. మత్స్యకారుల ఉపాధికి జెట్టీలు, ఓడరేవులు ఏర్పాటు చేస్తున్నారని, బోట్లకు అవసరమైన డీజిల్‌ను రాయితీపై సరఫరా చేయడం జరిగిందని వివరించారు. వేట నిషేధ సమయంలో మత్స్యకార భరోసా ద్వారా రూ.10 వేలు అందించడంతో పాటు ప్రమాదవశాత్తూ మృతి చెందిన మత్స్యకారులకు రూ.10 లక్షలు నష్టపరిహారం అందిస్తున్నట్టు తెలిపారు. అవినీతిమయమైన టీడీపీని నమ్మవద్దని, రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో మత్స్యకారులను ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి కంబాల జోగులును గెలిపించాలన్నారు. మూడు పార్టీల కూటమి అభ్యర్థి వంగలపూడి అనిత కార్యకర్తలను చెప్పులతో కొట్టడం, ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి వేధింపులకు గురి చేసిన వ్యక్తి అని, అటువంటి వారికి ఓటు వేసి మోసపోవద్దని అన్నారు. అనంతరం వెంకటనగరం, రాజానగరం, గోపాలపట్నం, పెద్దిపాలెం, మాసాహేబుపేట గ్రామాల్లో ప్రతి ఇంటికి తిరిగి ఫ్యాన్ గుర్తువున్న బ్రోచర్లను అందిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ కంబాల సందీప్, జెడ్పీటీసీ సూరిబాబు, ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపల్లి శ్రీను, గోపాలపట్నం, మాసాహేబుపేట, పాల్మన్‌పేట, కేశవరం, పెంటకోట, రాజవరం, సత్యవరం, మంగవరం సర్పంచ్‌లు పన్నీరు బాబ్జి, గెడ్డమూరి నీలవేణి శ్రీనివాసరావు, కోడ కోటేశ్వరరావు, రామగోవిందు, చేపల నాగమణి తాతాజీ, గోసల రమణ, సకిలేటి రాము, వంగలపూడి రామారావు, పాయకరావుపేట పీఏసీఎస్ డైరెక్టర్ దేవవరపు రాజేష్ ఖన్నా, ఏఎంసీ డైరెక్టర్ పెనుమత్స నాగేశ్వరరావు, ఎంపీటీసీలు కొంతం నరేష్, గారా చక్రవర్తి, సోషల్ మీడియా ప్రతినిధి కొంకిపూడి రామకృష్ణ, పాలపర్తి సతీష్, ఎమ్మెల్వో కాకాడ కృష్ణ, పార్టీ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి యజ్జల అన్నవరం, పుత్రరావు, నీలాపు బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ మేనిఫెస్టోను ప్రజలు నమ్మడం లేదు

ఎమ్మెల్యే కంబాల జోగులు



విలేకర్లతో మాట్లాడుతున్న కంబాల జోగులు

నక్కపల్లి : టీడీపీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలు నమ్మడం లేదని పాయకరావుపేట వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కంబాల జోగులు అన్నారు. మంగళవారం ఆయన పాయకరావుపేటలో విలేకర్లతో మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలంటూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలను చేస్తున్నారన్నారు. చంద్రబాబుకు దమ్ముంటే 2014లో విడుదల చేసిన మేనిఫెస్టోను కూడా పట్టుకుని 2024 మేనిఫెస్టోను విడుదల చేయాలన్నారు. 2014లో మేనిఫెస్టోలో ప్రకటించిన హామీల్లో ఎన్ని నెరవేర్చారో వివరిస్తూ కొత్త మేనిఫెస్టో విడుదల చేసుంటే ప్రజలు నమ్మేవారన్నారు. అటువంటి సత్తా ఒక్క జగన్‌మోహన్‌రెడ్డికే ఉందన్నారు. గతంలో ఒకసారి చంద్రబాబు బూటకపు హామీల వల్ల మోసపోయిన ప్రజలు మళ్లీ మోసపోడానికి సిద్ధంగా లేరన్నారు. అప్పట్లో రైతు రుణమాఫీ చేస్తానని, అక్కచెల్లెమ్మలు బంగారు ఆభరణాలు కుదువ పెట్టి బ్యాంకుల్లో తెచ్చిన రుణాలు మాఫీ చేస్తానని, నిరుద్యోగ భృతి ఇస్తానని వాగ్దానాలు చేసి ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. జగనన్న మాత్రం మేనిఫెస్టోలో ప్రకటించిన హామీల్లో 98 శాతం నెరవేర్చారన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోను నమ్మి ఆ పార్టీకి ఓటేస్తే 2014లో జరిగిన సంఘటనలు పునరావృతం అవుతాయన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, నాయకులు దనిశెట్టి బాబూరావు, రాజేష్‌ఖన్నా పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయండి

ఎస్.రాయవరం : పాయకరావుపేటలో సీఎం జగన్ మోహన్‌రెడ్డి నిర్వహించే బహిరంగ సమావేశానికి పెద్ద ఎత్తున జనసమీకరణ చేయాలని మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు అన్నారు. అడ్డురోడ్డు క్యాంపు కార్యాలయం వద్ద మంగళవారం వైఎస్సార్‌సీపీ శ్రేణులతో సమావేశం అయ్యారు. జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం సభలు, మేమంతా సిద్ధం బస్సు యాత్ర, తాజాగా నిర్వహిస్తున్న బహిరంగ సభలకు విశేషంగా స్పందన వస్తుందని, మళ్లీ వచ్చేది జగనన్న ప్రభుత్వమేనని, ప్రతి కార్యకర్త ఉత్సాహంగా పనిచేసి భారీ మెజార్టీ తీసుకువచ్చేలా కృషి చేయాలన్నారు. పాయకరావుపేటలో 12.30 గంటల సభ ప్రారంభం అవుతుందన్నారు. మండలం నుంచి ఉదయం 10 గంటలకే ర్యాలీగా బయలుదేరి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పన్న, నాయకులు మధువర్మ, కుంచాల అప్పారావు, బోయిన లక్ష్మి, చొప్పా రాజు, వెలగా శ్రీను,గరగా శ్రీను, బాబి పాల్గొన్నారు.

ఈశ్వరరావుపై సస్పెన్షన్ ఎత్తివేత

నక్కపల్లి: ఎస్.రాయవరం మండలం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పోలిశెట్టి పెద ఈశ్వరరావుపై గతంలో పార్టీ విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేసినట్టు రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న సమాచారంపై పార్టీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈశ్వరరావుపై సస్పెన్షన్ వేటు వేశామన్నారు. రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు, ఎస్.రాయవరం మండల పార్టీ నాయకులు ఈశ్వరరావు తప్పును మన్నించి అతన్ని పార్టీలోకి తిరిగి తీసుకోవాలని కోరిన మేరకు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈశ్వరరావు ఇతర పార్టీల్లో చేరకుండా వైఎస్సార్‌సీపీకి విధేయుడిగా పనిచేస్తానని మాట ఇవ్వడంతో తాజాగా అతనిపై విధించిన సస్పెన్షన్ వేటు ఎత్తివేయాలని పార్టీ అధిష్టానం నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు.

గిరిజన గ్రామాల్లో ఎంపీడీవో పర్యటన

నాతవరం : కొండల మీద నున్న గిరిజనులకు తాగునీటి సమస్య లేకుండా చేసేందుకు ముందస్తు జాగ్రత్తలు చేపట్టామని ఎంపీడీవో జాగరపు రాంబాబు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతమైన సరుగుడు సుందరకోట పంచాయతీలో శివారు గ్రామాలను మంగళవారం సందర్శించారు. కొన్ని గ్రామాలు కాలినడకన, మరికొన్ని గ్రామాలను బైక్‌పై వెళ్లి సందర్శించారు. తాగునీటి బోర్లు, సోలార్ సిస్టమ్ బోర్లను పరిశీలించి గిరిజనులతో మాట్లాడారు. పోలింగ్ రోజున సరుగుడులో కేంద్రాల వద్ద గిరిజ నులకు ప్రత్యేకంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు.

ప్రతి హామీ నెరవేర్చాం...ఓటడుగుతున్నాం

- ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మద్దతివ్వండి
- నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్



పార్టీ నాయకులతో కలిసి వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గణేష్



అమ్మపేట గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గణేష్

గొలుగొండ: ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చి మీ ముందుకు వచ్చాం.. 2019లో హామీలు ఏ ఒక్కటీ వదలకుండా అర్హతే కొలమానంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారు..మళ్లీ 2024 ఎన్నికల సందర్భంగా నెరవేర్చగలగే హామీలు ఇవ్వడం జరిగిందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. మండలంలో అమ్మపేట, కొత్తమల్లంపేట, గొలుగొండ, చిన్నయ్యపాలెం, జోగుంపేట, సాలికమల్లవరం, పప్పుశెట్టిపాలెం తదితర పంచాయతీల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన సీఎం జగన్ వల్లనే వచ్చిందని అందుకే పేదవాడు ఈ రోజు సంతోషంగా ఉన్నారని తెలిపారు. అధికారం కోసం చంద్రబాబు లేనిపోని హామీలు ఇవ్వడం జరుగుతుందని వాటిని ప్రజలు నమ్మవద్దని తెలిపారు. మాట ఇచ్చి మాట నిలబెట్టుకున్న గొప్ప వ్యక్తి జగనన్నే అన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బూడి ముత్యాలనాయుడుకు, నర్సీపట్నం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనకు ఫ్యాన్‌కు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యన్నారాయణ, వైస్ ఎంపీపీ సుర్ల బాబ్జి, నాగమణి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షరాలు లోచల సుజాత, సర్పంచ్‌లు రాజుబాబు, కసిపల్లి బుజ్జి, పి.లక్ష్మి, జవ్వల లక్ష్మి, విజయలక్ష్మి, ఎంపీటీసీలు చినపాప, బొడ్డులక్ష్మి పాల్గొన్నారు.

గత ఐదేళ్లలో మున్సిపాలిటీలో ఎంతో అభివృద్ధి

నర్సీపట్నం : మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో రూ.12 కోట్లతో సీసీ రోడ్లు వేశామని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పేర్కొన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో జరగని అభివృద్ధిని ఐదేళ్ల కాలంలో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. మున్సిపాలిటీ 16వ వార్డులో పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల సన్యాసిపాత్రుడు, వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరితో మంగళవారం కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా మహిళలు ఎమ్మెల్యేకు హారతులు పట్టారు. ఇంటింటికీ వెళ్లి చేసిన అభివృద్ధిని వివరించి మరోసారి ఆదరించాలని ఎమ్మెల్యే ఓటర్లను అభ్యర్థించారు. 16 వార్డులో రూ.2 కోట్లతో సీసీ రోడ్లు వేశామన్నారు. గతంలో రోడ్లు లేవు..మీరొచ్చిన తర్వాతే రోడ్లు వేశారని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందన్నారు. మున్సిపాలిటీలో 10 వేలకు పైగా మెజార్టీ వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రచారంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, టౌన్ పార్టీ అధ్యక్షులు ఏకా శివ పాల్గొన్నారు.

మంచిచేస్తున్న ప్రభుత్వానికి మద్దతివ్వండి



చామంతిపురంలో ప్రచారం చేస్తున్న కళావతి

మాకవరపాలెం : సంక్షేమ పథకాలతో ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలంతా మద్దతివ్వాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ సతీమణి కళావతి కోరారు. చామంతిపురంలో మంగళవారం రాత్రి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి, స్థానిక సర్పంచ్ బొడ్డు గోవిందరావుతో కలసి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుతో కూడిన కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు. ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ గొర్లి వరలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు సత్యవేణి, పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, సచివాలయ కన్వీనర్ రమణ, డీసీసీబీ మాజీ డైరెక్టర్ భద్రాచలం ,యూత్ అధ్యక్షుడు శ్రీను, బాలకృష్ణ పాల్గొన్నారు.

NOTICE

IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: SECUNDERABAD
O.S. No. 517 OF 2021

Between: M/s.Fame International ...Plaintiff
AND
M/s. Sri Santoshi Matha New Marketing and others ...Defendants

To,
M/s. Sri Santoshi Matha New Marketing, A Proprietary Concern, Represented by its Proprietor Mr. Alla Srinivasa Rao, Having its office at # 49-16-18, Lalitha Nagar, Akkayyapalem, Vishakapatnam, Andhra Pradesh- 530016.
ALSO AT : D.No : 13,Near Andhra Bank, Chodavaram, Vishakapatnam - 531036. Andhra Pradesh.
2. Mr. Alla Srinivasa Rao, Having its office at # 49-16-18, Lalitha Nagar, Akkayyapalem, Vishakapatnam, Andhra Pradesh- 530016.
ALSO AT : D.No : 13,Near Andhra Bank, Chodavaram, Vishakapatnam - 531036. Andhra Pradesh ...Defendants

Please take notice that the above said O.S. has been filed by the Plaintiffs seeking Recovery of Money. The Hon'ble Court has posted the above said matter on 05-06-2024 for your appearance. Please appear at 10:30 A.M. before the above-mentioned court on 05-06-2024 with any objections failing which the above said matter will be decided in your absence and on merits.

(By Order of Hon'ble Court)
Sd/- **ASHISH SAMAT**, Advocate
H.No. 1-8-54/1/1, 2nd floor, Above Pharma Plus, Sindhi Colony, P.G. Road, Sec'bad-500 003. Ph +919550576579